గైనకాలజీ వైద్య రంగంలో ఆమె ఓ యువ కెరటం.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడా లేని అధునాతన వైద్య పరికరాలతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తూ.. జర్మనీ, జపాన్ దేశాలకు చెందిన లేజర్, డాప్లర్, మైక్రోవేవ్ పరికరాలతో పాటు పీఆర్పి ద్వారా అత్యాధునిక చికిత్స అందిస్తూ.. మహిళల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మెడలో సెతస్కోపుతో మహిళల్లో వచ్చే ఎలాంటి సమస్యలను అయినా నయం చేసి ఆరోగ్యం పంచుతున్నారు. కాస్మొటిక్ గైనకాలజీ వైద్య సేవల్లో ధీశాలిగా.. లాప్రోస్కోపిక్ సర్జరీల్లో నెంబర్ వన్‌గా నిలుస్తూ.. మహిళల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నారు ఈ యువ వైద్యురాలు. కుట్టు, కోత, నొప్పి లేకుండా హై అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ అందిస్తూ... అతి తక్కువ ధరలకే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంత వాసులకు చేరువ చేసి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారు. ఇంతకీ ఎవరీ వైద్యురాలు అనేగా మీ సందేహం..!! భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో హనుమాన్ టెంపుల్ వద్ద గల న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ప్రముఖ కాస్మొటిక్ గైనకాలజిస్ట్, లాప్రోస్కోపిక్ స్పెషలిస్ట్ డాక్టర్ కె.స్వప్న, డీ.జీ.వో.

శామ్, మార్చి09(కెరటం ప్రతినిధి)



# మహిళల ఆరోగ్యానికి న్యూ లైఫ్.. డా. స్వప్న..

## కాస్మొటిక్ గైనకాలజీ వైద్య సేవల్లో ధీశాలి..

గైనకాలజీ వైద్య రంగంలో న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌కు ఒక ప్రత్యేకత ఉందని డాక్టర్ కె.స్వప్న వెల్లడించారు. ముఖ్యంగా గైనకాలజీ స్పెషాలిటీలకు సంబంధించి అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 24గంటల ప్రసూతి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మహిళల్లో తలెత్తే దీర్ఘకాలిక వ్యాధులతో పాటు మహిళల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్లు, పిస్టులా, పైల్స్, సెక్సువల్ సమస్యలు, తెల్లబట్ట, యూరిన్ లీకేజ్, 60 ఏండ్లు పైబడిన వారికి వచ్చే సమస్యలు వంటి వాటికి శాశ్వత

**కాస్మొటిక్ గైనకాలజీ వైద్య సేవల్లో ధీశాలి**

**లాప్రోస్కోపిక్ సర్జరీల్లో న్యూలైఫ్ హాస్పటల్‌కు ప్రత్యేక గుర్తింపు**

- వైద్య రంగంలో ఆమె ఒక ప్రభంజనంగా అడుగులు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడా లేని అధునాతన పరికరాలతో వైద్య సేవలు
- జర్మనీ, జపాన్ దేశాల నుంచి లేజర్, డాప్లర్, మైక్రోవేవ్ మెషిన్లతో చికిత్స
- పీఆర్పి ద్వారా పిల్లలు లేని వారికి అధునాతన వైద్య సదుపాయం
- కుట్టు, కోత, నొప్పి లేకుండా అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్
- మహిళల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్న డాక్టర్ స్వప్న




లేజర్ మెషిన్..



డాప్లర్ మెషిన్



### మైక్రోవేవ్ మెషిన్..

పరిష్కారం చూపేందుకు, పురుషుల్లో అంగస్తంభన సమస్యలతో పాటు సెక్సువల్ సమస్యలకు కాస్మొటిక్ గైనకాలజీ వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. అందుకు జర్మనీ, జపాన్ దేశాలకు చెందిన లేజర్, డాప్లర్ మెషిన్లతో పాటు పీఆర్‌పి(ప్లేట్‌లెట్స్ రిచ్ ప్లాస్మా)తో కొత్తగూడెంలోని న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నందు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందిస్తున్నామని డాక్టర్ స్వప్న తెలిపారు. అంతేకాకుండా మైక్రోవేవ్ మెషిన్‌తో వెరికోస్ వెయిన్స్, గర్భాశయ సమస్యలు, మొలలు, కణుతులు వంటి సమస్యలకు సైతం అధునాతన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ రకమైన వైద్య సదుపాయాలు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కేవలం న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లోనే అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంత వాసులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న సంకల్పంతో హైదరాబాద్, విజయవాడ, చెన్నై వంటి మహానగరాలకు ధీటుగా కొత్తగూడెంలోని న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో హై అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ అందిస్తున్నామని, కుట్టు, కోత, నొప్పి లేకుండా ఒకే ఒక్క రోజులో తిరిగి ఇంటికి వెళ్లు విధంగా వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ కె.స్వప్న, డీ.జీ.వో తెలిపారు.

### లాప్రోస్కోపిక్ సర్జరీల్లో న్యూలైఫ్ హాస్పటల్‌కు ప్రత్యేక గుర్తింపు

పాత కాలపు కోతలకు చెక్ పెట్టి హై అడ్వాన్స్ డ్ లాప్రోస్కోపీ సర్జరీతో శస్త్ర చికిత్సల్లో సరికొత్త మార్గం చూపుతున్నారు న్యూలైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డాక్టర్ స్వప్న కేతావత్ డీ.జీ.వో. అంతేకాదు ఇప్పటికే దాదాపు వేలల్లో సర్జరీలు విజయవంతంగా పూర్తిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చుట్టుప్రక్కల జిల్లాల్లో తనకంటూ ప్రత్యేకతను చాటుకుని లాప్రోస్కోపీ సర్జరీల్లో తన ప్రతిభ చాటుతూ ప్రత్యేకంగా నిలిచారు. పాత కాలపు కోత పద్ధతికి చెక్ పెట్టి ఎలాంటి నొప్పి, గాయం లేకుండా ఆపరేషన్ జరిగిన గంటల్లోనే పూర్తిగా కోలుకుని క్షేమంగా ఇంటికి వెళ్లేలా అధునాతన పద్ధతుల్లో లాప్రోస్కోపీలో ఆపరేషన్లు చేస్తున్నారు డాక్టర్ స్వప్న.

### ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించడే లక్ష్యం..



సామాన్యులకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న లక్ష్యంతో న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ పనిచేస్తోందని డాక్టర్ స్వప్న తెలిపారు. ముఖ్యంగా మహిళల సమస్యలకు ప్రపంచ దేశాల్లోని అత్యాధునిక పరికరాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసుల కొరకు తెప్పించి ఇక్కడ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా అతి తక్కువ ధరలకే అందరికీ అందుబాటులో హై అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్‌ను కొత్తగూడెం పట్టణంలోని న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

- డాక్టర్ స్వప్న

అతి తక్కువ ధరలకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు హై అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ అందిస్తున్నామని తెలిపారు.



## సమిష్టి ఉద్యమాలతోనే మహిళా చట్టాలు, హక్కులు కాపాడుకోవాలి

◆ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**శామ్, మార్చి09(కెరటం ప్రతినిధి)**

భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ, సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు చట్ట పరిరక్షణ, హక్కులను కాపాడుకోవచ్చని అన్నారు.

**మహిళా హక్కుల కోసం పోరాటం అనివార్యం**

సదస్సులో మాట్లాడుతూ, స్వతంత్ర భారతదేశంలో పాలకులు మహిళల అభివృద్ధికి గణనీయమైన మార్గాలను అందించలేకపోయారని ఆయన విమర్శించారు. సమాజంలో మహిళలపై పెరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న హింస, వివక్ష, భ్రూణహత్యలు, ఆడపిల్లల అమ్మకాల వంటి సమస్యలను ఎదుర్కోవాలంటే ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చాలా దేశాల్లో శ్రామిక మహిళల పోరాట దినంగా జరుపుకుంటున్నారని, భారత దేశంలోనూ అదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.

**మహిళా సాధికారతకు పటిష్టమైన చట్టాల అమలే మార్గం**

సమాజంలో మహిళలు పూర్తి గౌరవం పొందే స్థాయికి రావాలంటే ప్రస్తుత చట్టాలను కఠినంగా అమలు చేయాలని సాబీర్ పాషా అభిప్రాయ పడ్డారు. మహిళలకు ఉద్యోగ అవకాశాలు, భద్రత, విద్య, వైద్యం వంటి అంశాల్లో ప్రభుత్వం మరింత చురుగ్గా వ్యవహరించాలని సూచించారు.

**మహిళా ప్రముఖులకు ఘన సత్కారం**

ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన మహిళా ప్రముఖులను మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం దిశ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు బరిగెల సంపూర్ణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రత్న కుమారి, అలాగే మామిడాల ధనలక్ష్మి, కూరపాటి విజయలక్ష్మి, మునిగడప పద్మ, మేదిని లక్ష్మి, షాహిన్, ధారా లక్ష్మి, భాగ్యలక్ష్మి, మంద నిర్మల, గోనె మణి, సత్తెనపల్లి విజయలక్ష్మి, పల్నాటి వీణ, షమీన, పోలమూరి ధనలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, కే సుశీల, బరిగెల పద్మలత, మహబూబి, మెరుగు అనసూయ, శాంతి, కైసర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మహిళా హక్కుల కోసం పోరాడే లక్ష్యంతో, మహిళా సాధికారత సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చింది.




## అర్హత కలిగిన ప్రతి పేదవానికి ఉచిత న్యాయ సహాయం అందాలి

**శామ్, మార్చి09(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం జిల్లా కోర్టు ఉన్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా అర్హత ప్రతి పేదవానికి క్రిమినల్ కేసులలో ఉచిత న్యాయ సహాయం ను అందించడం ద్వారా వారికి న్యాయవాదిని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మంగళవారం చంద్రుగొండ, టూ టౌన్ కొత్తగూడెం మరియు చుంచుపల్లి పోలీస్ స్టేషన్లలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం అందించిన ఫ్లెక్సీ బోర్డులను పరిశీలించారు. ప్రతి పోలీస్ స్టేషన్లలో లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆక్ట్ సెక్షన్ 12 ప్రకారం ఉచిత న్యాయ సహాయం ఫ్లెక్స్ ను అందరికీ కనబడేలా చూడాలని తెలిపారు.

